ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 16.06.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ఈరోజు జీ-7 సదస్సులో పాల్గొంటారు.

2. ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవశ్యకత ఉందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు.

3. ఈనెల 21న నిర్వహించే నీట్ యూజీ పరీక్ష నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం టెలిగ్రామ్ యాప్‌పై ఈనెల 22 వరకు ఆంక్షలు విధించింది.

4. అరుణాచల్ ప్రదేశ్ , అసోం, బీహార్, కేరళ, తమిళనాడులలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

**PM-G7**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు ఫ్రాన్స్ లో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా ఎవియాన్ నగరానికి చేరుకో ని జీ- 7 సదస్సులో పాల్గొంటారు. మోదీకి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ స్వాగతం పలు కతారు. ఆ తర్వాత , కొత్త భాగస్వామ్యాల ఏర్పాటు, అంతర్జాతీయ సంఘీభావాన్ని పునర్నిర్మించడం అనే అంశంపై జరిగే సదస్సులో ప్రధానమంత్రి పాల్గొంటారు. ఈ సమావేశంలో జీ-7 దేశాల అధినేతలు, భాగస్వామ్య దేశాల ప్రతినిధులు, ప్రపంచ బ్యాంక్, ఆఫ్రికన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సందర్భంగా మోదీ పలు దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరు పుతారు. కెనడా

ప్రధానమంత్రి మార్క్ కార్నీ , బ్రిటన్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ , యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌లతో విడివిడిగా సమావేశమవుతారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ఇచ్చే అధికారిక విందుకు మోదీ హాజరవుతారు. జీ-7 సదస్సులో భారతదేశం పాల్గొనడం ఇది 13వ సారి కాగా, మోదీ వరుసగా ఏడోసారి ఈ సదస్సుకు హాజరవుతుండటం విశేషం.

**NSD**

**OM BIRLA-YOUTH PARLIAMENT (EARLY)**

ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవశ్యకత ఉందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2026 భాగస్వాములతో మాట్లాడుతూ ఓం బిర్లా... ప్రపంచంలోనే భారత్ అత్యధిక జనాభా కలిగిన దేశం అయినప్పటికీ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రజల భాగస్వామ్యం నిరంతరం పెరుగుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడానికి, అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడానికి ప్రజాస్వామ్యంలో క్రియాశీలక, సమగ్ర భాగస్వామ్యం ఎంతో అవసరమని లోక్‌సభ స్పీకర్ అన్నారు.

NSD

**MEA SECRETARY – SLOVAKIA**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్లోవేకియా పర్యటన భారత్-స్లోవేకియా భాగస్వామ్యంలో ఒక ముఖ్యమైన మైలురాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సిబి జార్జ్ తెలిపారు. స్లోవేకియా రాజధాని, బ్రాటిస్లావాలో సిబి జార్జ్ మీడియాతో మాట్లాడుతూ... ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా కుదిరిన అవగాహన ఒప్పందాలు రక్షణ రంగ ఉత్పత్తి , వాణిజ్యం, పెట్టుబడులు, అనేక ఇతర రంగాలలో సహకారాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఉగ్రవాద నిరోధక సహకారంపై ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక గ్రూప్‌ను ఏర్పాటు చేయడానికి, అలాగే ఇరు దేశాల

మధ్య కాన్సులర్ చర్చలు జరపడానికి భారత్ , స్లొవేకియా అంగీకరించాయని గుర్తు చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారతదేశానికి శాశ్వత సభ్యత్వం కోసం స్లొవేకియా తన మద్దతును పునరుద్ఘాటించిందని సిబి జార్జ్ పేర్కొన్నారు.

బైట్ ... SIBI-GEORGE---UN-MEMBERSHIP

NSD

**NTA-TELEGRAM BAN**

ఈనెల 21న నిర్వహించే నీట్ యూజీ పరీక్ష నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం టెలిగ్రామ్ యాప్‌పై ఈనెల 22 వరకు ఆంక్షలు విధించింది. ఐటీ మంత్రిత్వ శాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ స్వాగతించింది. పరీక్షల లీకేజీకి సంబంధించి తప్పుడు ఆధారాలు సృష్టించకుండా నిరోధించేందుకు, ఇప్పటికే పోస్ట్ చేసిన సందేశాలను సవరించే ఫీచర్‌ను కూడా ఈనెల 30 వరకు నిలిపివేయాలని టెలిగ్రామ్‌ను ఆదేశించారు. అభ్యర్థులను మోసం చేసే ముఠా నుండి విద్యార్థులను రక్షించడానికి , ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ రక్షణ చర్యలు తీసుకున్నారు. పరీక్షను సురక్షితంగా నిర్వహించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ఎన్‌టీఏ తెలిపింది.

**NTA NEET-ADMIT**

2026 నీట్ యూజీ పరీక్షకు సంబంధించి అడ్మిట్ కార్డ్‌లు డౌన్‌లోడ్ ప్రారంభమైన 24 గంటల్లోనే 10 లక్షల మందికి పైగా అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డ్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపింది. అభ్యర్థులందరికీ ఎలాంటి అంతరాయం లేకుండా వెబ్‌సైట్ అందుబాటులో ఉండేలా చూసేందుకు తమ బృందాలు నిరంతరం సర్వర్‌ల లోడ్‌ను పర్యవేక్షిస్తున్నాయని ఏజెన్సీ పేర్కొంది. అభ్యర్థులందరికీ పరీక్ష సమయానికి ముందే అడ్మిట్ కార్డ్‌ు అందేలా ఏజెన్సీ చర్యలు తీసుకుంది.

NSD

**SWAMI VIVEKNANDA STATUE**

అమెరికా, చికాగోలోని భారత రాయబార కార్యాలయంలో స్వామి వివేకానంద కాంస్య విగ్రహాన్ని అమెరికా లోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా ఆవిష్కరించారు. సేవ , సామరస్యం

గురించిన సందేశాన్ని అందించిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించడం గర్వకారణమని క్వాత్రా సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వేదాంతం, యోగా బోధనలను వ్యాప్తి చేసిన ప్రముఖ తత్వవేత్త-చింతనాపరుడైన వివేకానంద , 1893లో చికాగోలో జరిగిన పార్లమెంట్‌లో చేసిన చారిత్రాత్మక ప్రసంగం ద్వారా అమెరికాలో బాగా ప్రసిద్ధి చెందారు.

NSD

## UNSC- REFORMS

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణల్లో భాగంగా కేవలం తాత్కాలిక సభ్యత్వాల సంఖ్యను మాత్రమే పెంచితే ఆ ప్రయత్నాలు విఫలమ య్యే అవకాశం ఉందని భారత్ హెచ్చరించింది. భద్రతా మండలి సంస్కరణలపై జరిగిన అంతర్-ప్రభుత్వ చర్చల సమావేశంలో భారత శాశ్వత ప్రతినిధి, రాయబారి హరీష్ పర్వతనేని ఈ వ్యాఖ్యలు చేశారు. కేవలం తాత్కాలిక సభ్యత్వ రంగానికే విస్తరణను పరిమితం చేస్తే , భద్రతా మండలి సంస్కరణలు చాలా అసంపూర్ణంగా ఉండే అవకాశం ఉందన్నారు.

**S/B- HARISH PARVATHANENI**

NSD

**LNG CARRIER- DISHA- HORMUZ**

భారత్ కు చెందిన దిశ **LNG** రవాణా నౌక హోర్ముజ్ జలసంధి గుండా సురక్షితంగా ప్రయాణించింది. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన తర్వాత, ఈ మార్గాన్ని దాటిన మొదటి భారతీయ ఎల్‌ఎన్‌జీ ట్యాంకర్ ఇది. అమెరికా, ఇరాన్‌ల మధ్య ప్రాథమిక కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించిన తర్వాత ఈ జలసంధి గుండా ప్రయాణించిన మొదటి వాణిజ్య నౌకలలో ఇది కూడా ఒకటి. ఈ నౌక ఈనెల 18వ తేదీన గుజరాత్‌లోని దహేజ్‌కు చేరుకుంటుందని నౌకాయానం, జలమార్గాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ ఉపేష్ కుమార్ శర్మ తెలిపారు.

NSD

**USA--B-52-BOMBER-CRASH**

దక్షిణ కాలిఫోర్నియాలో నిన్న రాత్రి మోజావే ఎడారిలో ఉన్న అమెరికా వైమానిక దళ స్థావరం నుండి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే బి- 52 బాంబర్ విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఎయిర్‌బేస్ రన్‌వే సమీపంలోని ఎడారి నుండి నల్లటి పొగలు రావడం వైమానిక దృశ్యాల ద్వారా స్పష్టమైంది. అయితే , విమాన ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇప్పటి వరకు తెలియరాలేదు.

NSD

**WEST ASIA DE ESCALATION:**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గించేందుకు దాదాపు నాలుగు నెలల ఘర్షణలకు ముగింపు పలికేలా అమెరికా , ఇరాన్ దేశాలు ఒక సమగ్ర ఒప్పందాన్ని ప్రకటించాయి. ఇప్పటికే ఇరు దేశాల అధికారులు ఒక అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేయగా, శుక్రవారం స్విట్జర్లాండ్లోని జెనీవాలో అధికారిక సంతకాల కార్యక్రమం జరగనుంది. ఈ ఒప్పందం ద్వారా హోర్ముజ్ జలసంధిని పునరుద్ధరించనున్నారు. అలాగే ఇరాన్ అణు కార్యక్రమం , ఇతర వివాదాలపై 60 రోజుల పాటు చర్చలు జరపనున్నారు. ఈ పరిణామంతో ప్రపంచ మార్కెట్లలో ముడి చమురు ధరలు తగ్గాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ... అధికారిక కార్యక్రమం తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. వైస్ ప్రెసిడెంట్ జెడి వాన్స్ దీనిని శాంతి వైపు ముఖ్యమైన అడుగుగా అభివర్ణించారు. అయితే , ఈ జలసంధిలో ఎలాంటి సుంకాలు ఉండకూడదని అమెరికా అంటుండగా, భవిష్యత్తులో ఫీజులు వసూలు చేసే యోచనలో ఇరాన్ ఉంది. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజష్కియాన్ ఈ ఒప్పందాన్ని స్వాగతించినప్పటికీ , తుది ఒప్పందం ఇంకా పూర్తి కాలేదని స్పష్టం చేశారు.

NSD

**IMD**

అరుణాచల్ ప్రదేశ్, అస్సోం, బీహార్, కేరళ, తమిళనాడులలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ పేర్కొంది. ఢిల్లీ , తెలంగాణ, పంజాబ్, మహారాష్ట్రతో సహా పలు రాష్ట్రాల్లో

ఉరుములు,  మెరుపులతో కూడిన బలమైన గాలులు వీస్తాయని తెలిపింది. మరోవైపు తెలంగాణ, విదర్భలలో వడగాలులు, గోవా, ఒడిశాలలో వేడి, ఉక్కపోత వాతావరణం కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.

NSD

**DAY FIFA WORLD CUP**

ఫిఫా వరల్డ్ కప్ 2026 లో భాగంగా స్పెయిన్, కేప్ వెర్డే జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో కేప్ వెర్డే అసాధారణ ప్రదర్శన కనబరిచి , ప్రపంచ దిగ్గజం స్పెయిన్‌తో జరిగిన మ్యాచ్‌ను  0-0తో డ్రాగా ముగించింది. మరోవైపు, గ్రూప్-జి లో  ఇరాన్, న్యూజిలాండ్ జట్ల మధ్య ఈ ఉదయం జరిగిన మ్యాచ్  2-2తో డ్రాగా ముగిసింది. సీయాటిల్ స్టేడియంలో జరిగిన గ్రూప్-జి మ్యాచ్‌లో బెల్జియం, ఈజిప్ట్ 1-1తో డ్రా చేసుకున్నాయి. అమెరికాలోని మయామి స్టేడియంలో ఈ ఉదయం జరిగిన గ్రూప్-హెచ్ మ్యాచ్‌లో సౌదీ అరేబియా, ఉరుగ్వే కూడా 1-1తో డ్రా చేసుకున్నాయి.

NSD

**PM-G7**

Prime Minister Narendra Modi will arrive in Evian, France today on a two-day visit to participate in the G7 Summit, in the third leg of his two-nation visit. Upon arrival, French President Emmanuel Macron will formally welcome the Prime Minister. Mr Modi will then participate in a working session of the summit on the theme, "Forging New Partnerships and Rebuilding International Solidarity," along with leaders of G7 countries, partner countries, and representatives of the World Bank and the African Development Bank. On the sidelines of the meeting, the Prime Minister is also scheduled to hold bilateral meetings with Prime Minister of Canada Mark Carney, Prime Minister of United Kingdom Kier Starmer and UAE President Sheikh Mohamed bin Zayed Al Nahyan. Later, he will attend a gala dinner hosted by French President Emmanuel Macron.

**SJ :: JAIRAJ MP-II 16.06.2026**

**MEA SECRETARY - SLOVAKIA**

Secretary (West), Ministry of External Affairs Sibi George said that the Prime Minister Narendra Modi's visit to Slovakia is an important milestone in India's partnership with Slovakia. Addressing the media at Slovakian capital Bratislava, He said that the MOUs signed during Prime Minister's visit will enhance cooperation in sectors like defence production, exchange of expertise, trade and investment and many other areas.  He also pointed out that India and Slovakia agreed to have a joint working group on cooperation in counter terrorism and a consular dialogue

between two countries. He added that Slovakia reiterated the support for India’s permanent membership in the UN Security Council.

**SMITHY M PALLURUTHY/BRATISLAVA/SLOVAK REPUBLIC/MAIL/0738 HRS.**

**BS DP-I 16.06.2026**

**OM BIRLA-YOUTH PARLIAMENT (EARLY)**

Lok Sabha Speaker Om Birla has emphasized the importance of greater public participation in democracy. Interacting with participants of the Viksit Bharat Youth Parliament 2026 in New Delhi, Mr Birla said that despite being the world's largest population with diverse cultures and varied geographical conditions, the country has emerged as the world's largest democracy after Independence, with increasing public participation. He said democracy has remained an integral part of country's work culture and thought process. The Lok Sabha Speaker said that active and inclusive participation in democracy is essential for shaping the nation's future and achieving the goal of a developed India.

**<><><>PRIYA/ANAND/1008 HRS**

**SJ MP-1 16.06.2026**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall today in parts of Arunachal Pradesh, Assam, Meghalaya, Bihar, Kerala and Mahe, Sub-Himalayan West Bengal, Sikkim, Tamil Nadu, Puducherry and Karaikal. Places over Delhi, Haryana, Chandigarh, Andaman and Nicobar Islands, Chhattisgarh, Interior Karnataka, Jammu and Kashmir, and Ladakh are expected to witness thunderstorms, lightning and gusty winds today. Similar weather conditions are also likely to prevail today over Jharkhand, Konkan and Goa, Madhya Pradesh, Maharashtra, Odisha, Punjab, Tamil Nadu, Puducherry, Karaikal, Telangana, West Bengal and Sikkim. According to the Met Department, thunder squalls are expected in West Rajasthan today. Meanwhile, heatwave conditions are likely to persist during the day over parts of Telangana and Vidarbha. According to the weather agency, hot and humid weather is expected today in parts of Goa, Madhya Maharashtra, Marathwada and Odisha.

**PRIYA/0706HRS**

**SJ MP-II 16.06.2026**

**SWAMI VIVEKNANDA STATUE**

A life-size statue of Swami Vivekananda was unveiled at the Consulate

General of India in Chicago by India's Ambassador to the US Vinay Mohan Kwatra. In a social media post, Mr. Kwatra said, he is proud to unveil a statue of Swami Vivekananda whose timeless message of service and universal harmony lives on in all of us. Vivekananda, a prominent philosopher-thinker who spread the teachings of Vedanta and Yoga across the world, is best known in the US for his landmark speech at the World's Parliament of Religions held in Chicago in 1893. In April this year, the first-ever life-size bronze statue of Swami Vivekananda was unveiled in Seattle, in Washington state. The monument was the first installation of Swami Vivekananda to be hosted by a city government anywhere in the US.

**<<>>KAUMUDEE/PTI/0740 HRS**

**SJ MP-II 16.06.2026**

**LNG CARRIER- DISHA- HORMUZ**

A Liquefied Natural Gas (LNG) carrier, Disha, safely transited through the Strait of Hormuz. It is the first Indian LNG tanker to cross the war-hit narrow shipping lane since the war in the Middle East broke out. The LNG carrier carrying 62 thousand 370 metric tons of LNG and managed by a Shipping Corporation of India-led consortium and chartered by Petronet LNG Ltd, is also one of the first commercial vessels to transit the Strait since the announcement of a preliminary ceasefire deal between the United States and Iran.

Director in the Ministry of Ports, Shipping and Waterways, Upesh Kumar Sharma, said the vessel is expected to arrive at Dahej in Gujarat on 18th of this month. Mr. Sharma said 15 vessels, comprising 10 Indian-flagged ships and 5 foreign-flagged vessels, have safely crossed the strategic waterway so far. Mr. Sharma further informed, the Ministry of Ports, Shipping and Waterways, through the Directorate General of Shipping, remains in continuous coordination with the Ministry of External Affairs, Indian missions abroad, shipping companies and other stakeholders to ensure the safety of Indian seafarers and vessels operating in the region.

The strategic waterway was effectively closed after the United States and Israel launched military strikes on Iran on 28th of February, triggering retaliatory action from Tehran and disrupting regional shipping.

**<<>>KAUMUDEE/PTI/0718 HRS**

**BS DP-II 16.06.2026**

**UNSC- REFORMS**

India has cautioned that efforts to reform the United Nations Security Council could fail if the expansion is limited to only non-permanent category of membership. India's Permanent Representative to the UN, Ambassador Harish Parvathaneni made these remarks while addressing the Inter-Governmental Negotiations meeting on Security Council reforms. Mr. Parvathaneni said, UNSC

reform would be grossly inadequate, bordering on failure, if expansion is limited only to the non-permanent category as it would fundamentally not change the decision making power-structure of the permanent five members.

**(S/B- HARISH PARVATHANENI)**

Mr. Parvathaneni stressed that by advocating expansion of the permanent category, India's consistent effort has been to bring in a greater sense of balance and equity in the Security Council, and change the decision making parameters of the five veto-wielding permanent members - China, France, Russia, UK and the US. India also underscored the need for text-based negotiations to ensure that discussions are more purposeful and outcome-oriented.

**<><><>SANYUKTA/ANI/PTI/1031 HRS**

**BS DP-I 16.06.2026**

**NTA NEET-ADMIT**

National Testing Agency has said that more than 10 lakh candidates have downloaded their admit cards for the upcoming NEET UG re-examination 2026 within 24 hours of the launch of the admit card download facility. The agency said that its teams are continuously monitoring the load on the servers to ensure smooth access for all candidates. The agency has also ensured that all candidates will get their admit cards well in time for the examination.

**<><><>SHIVANG/PRIYA/1023 HRS**

**BS DP-I 16.06.2026**

**NTA-TELEGRAM BAN**

Ahead of the re-examination of National Entrance Cum Eligibility Test (NEET) UG 2026 which is scheduled for 21st June, the government has restricted online messaging and social media app telegram till 22nd of this month. The National Testing Agency (NTA) has welcomed the Ministry of Electronics and Information Technology's (MEITY) directions for restricting Telegram access in India for a defined and limited period. In a statement, NTA said that the restriction will cover the day of the NEET (UG) 2026 re-examination and its immediate aftermath. The agency added that the platform has also been directed to disable the message-editing feature for already-posted messages until 30th of this month. According to the Agency, this step will address a feature that has allegedly been misused to fabricate post-facto claims of question paper leaks in national examinations. The NTA said both measures have been taken in the interest of public order and in response to the organised use of the platform by cheating rackets to defraud candidates appearing for the re-examination. NTA has expressed gratitude to the MEITY for the timely action and said the measures will

help ensure the safe and secure conduct of the examination in the interest of students.

**SAKLEN/SHIVANG/1056 HRS**

**BS** **DP-II** **16.06.2026**

**DAY FIFA WORLD CUP**

In the FIFA World Cup 2026, Cape Verde displayed an extraordinary performance to secure a 0-0 draw with global heavyweights Spain. Cape Verde's 40 years old goalkeeper Vozinha delivered a heroic performance by saving several goals from the opponent side.

Meanwhile, Iran and New Zealand in their Group G opener match ended in a 2-2 draw this morning. The match was a rollercoaster thriller held at Los Angeles Stadium in California. New Zealand took the lead twice through a brace from Elijah Just, but Iran showcased phenomenal resilience to fight back and equalize on both occasions.

In another match, Belgium and Egypt drew 1-1 in their Group G opening match at Seattle Stadium. Egypt came close to securing its first-ever World Cup victory but were denied by a quick response from Belgium's substitutes. Egypt's Emam Ashour earns the superior player of the match trophy.

Saudi Arabia and Uruguay also drew 1-1 in their opening match of Group H in Miami Stadium in US this morning. Abdulelah Al-Amri scored on a rebound in the 41st minute for Saudi Arabia, and Uruguay’s Maxi Araújo responded with an equalizer in the 80th minutes.

**<<>>KAUMUDEE/NET/0955 HRS**

**A B-52 BOMBER CRASHED**

A B-52 bomber crashed shortly after takeoff at a US Air Force base in Southern California's Mojave Desert last night, killing all eight people aboard. Aerial footage showed a plume of black smoke rising from the desert near the runway on the base. It is not immediately clear what caused the crash.